
# వాసవి క్లబ్స్ ద్వారా తక్షణ సహాయం రక్షణ కవచం పథకం ప్రారంభం







**సంగారెడ్డి, మార్చి 21 ( సిరి న్యూస్ )**

వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో శుక్రవారం సికింద్రాబాద్ హెడ్ ఆఫీస్లో వాసవి క్లబ్స్ ప్రతిష్టాత్మక పథకం తక్షణ సహాయం రక్షణ కవచం ను హర్యానా రాష్ట్ర గవర్నర్ ,బండారు దత్తాత్రేయ, చేతుల మీదుగా ఆవిష్కరించబడినది. ఈ కార్యక్రమంలో ఈ పథకం చైర్మన్ పుల్లూరి ప్రకాష్ మాట్లాడుతూ వెయ్యి మంది ఉదారస్వభావులైన దాతలతో ఒక వాట్సాప్ గ్రూప్ ఏర్పాటు చేసి ఆరోగ్యపరంగా అత్యవసరమైన పేద వాసవియన్లను ఆదుకునే ఉద్దేశ్యం తో ఈ పథకం ప్రారంభించడం జరిగిందని తెలిపారు. వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ అధ్యక్షులు ఇరుకుల్ల రామకృష్ణ మాట్లాడుతూ వాసవి క్లబ్స్ చరిత్రలో ఈ రకమైన ఆరోగ్యపరంగా ఆపదలో ఉన్నవారిని ఆదుకునే పథకం మొదటిసారి ప్రారంభిస్తున్నామని, పేద వాసవియన్స్ ఎవరికైనా ఆపరేషన్ లేదా ఏదైనా ఆరోగ్య అవసరాల నిమిత్తం, ఈ గ్రూపులో మెంబెర్స్ ఆర్థిక సహాయం చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంతర్జాతీయ ప్రధాన కార్యదర్శి, కోశాధికారి, మాజీ అధ్యక్షులు, ఇంటర్నేషనల్ ఆఫీసర్లు, జిల్లా 105 నాయకులు తదితరులు పాల్గొన్నారు.